


జై గురుదేవ్

ఆనంద ఋషి ఫౌండేషన్

## సహజ ఆనంద యోగ

# గురువాణి



సేకరణ : విజయానంద్ జి

❖ అందరూ సమానం కాదు.,

అందరిలో **ఉన్నది** సమానం. (మహామూలచైతన్యం)

❖ **తీరం** చేరేక పడవ అవసరం లేదు.

**మోక్షం** పొందేక దేహం అవసరం లేదు.

❖ **ప్రార్థన** ఎప్పుడు ఆగిపోతుంది అంటే --

ప్రార్థింపబడేవాడే ప్రార్థించేవాడు అని తెలుసుకున్నప్పుడు.

❖ '**నేను**' ఎవరో కనుగొంటే --

ఆత్మ, దేవుడు, సత్యము, బ్రహ్మము... అన్నింటికీ అదే **అర్థం** అవుతుంది.

❖ నాటకం ముగియడం జీవుడికి - **మరణం** .

నాటకం ముగియడం దేవుడికి - **ప్రళయం** .

❖ నటన తెలిసినవాడే ఏ **పాత్రనైనా** ధరించగలడు.

మోక్షమును పొందినవాడే ఏ **దేహమునైనా** ధరించగలడు.

❖ ప్రాణాన్ని తీసేవాడు - **యముడు**.

'అహాన్ని' తీసేవాడు - **గురువు**.